అసలు ప్రభుత్వం ఉన్నితన్ సంఘం నివేదికను, సిఫార్సులను ఎందుకు ప్రకటించడంలేదు? ఆ సిఫార్సులు ఏమిటో తెలిస్తే పరిస్థితి ఏమిటో తెలిసి, గ్రామోద్యోగులు తమ మనస్సులను కుదుటపరచుకొనడానికి కొంత సావకాశం చిక్కుతుంది కదా? ఆ పని చేయకుండా అంతా ఎన్నికల తర్వాతనే అంటే, అర్థం ఏమిటి? కాబట్టి ప్రభుత్వం ఉన్నితన్ సంఘం నివేదికను వెంటనే ప్రకటించాలి. అందులో ప్రభుత్వానికి ఇష్టంలేనిఅంశాలు వుంటే వుండవచ్చు. అది వేరే విషయం.

ఆఫీసర్లకుఎన్నికలతరగతులు

విజయవాడ, జనవరి 9, కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ ఎస్. ఎ. కరీం మొన్న యిక్కడ గెజిటెడ్ ఆఫీసర్లకు ఎన్నికతరగతులను నిర్వహించారు. నిన్న మూడీ పీదులోను, నేడు గుడివాడలోను కూడ తరగతులు నిర్వహించారు బందరులో 6వ తేదీన యీ తరగతులను నడిపారు.

సమ్మెచేస్తున్న విద్యార్థులపట్ల సానుభూతి: కర్నూల్లో హర్తాళ్

అంగళ్లు, హోటళ్లు మూసివేత

కర్నూలు, జనవరి 11: సమ్మె చేస్తున్న ఉస్మానియా కాలేజీ విద్యార్థులపట్ల సానుభూతిగా స్థానిక అంగళ్లు, హోటళ్లవాళ్లు నిన్న హర్తాళ్ చేశారు.

మొన్న టౌన్ హాలులో జరిగిన ఉస్మానియా కాలేజి విద్యార్థుల, స్థానికుల సమావేశంలో 'సానుభూతి పరంగా హర్తాళ్' జరుపాలన్న నిర్ణయం చేశారు.

శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ కాలేజీలకు, యూనివర్సిటీ అనుబంధ కళాశాలకు మధ్య 'జనరల్ ఎడ్యుకేషన్' విషయంలో దూరుబుడుతున్న కొన్ని లోటుపాటులను తొలగించాలని, కూర్చుల గేదంపద్ధతిని రద్దుపరచాలని కోరుతూ ఉస్మానియా కాలేజి విద్యార్థులు దీక్షలు 14 నుండి సమ్మెచేస్తున్నారు.

నిన్న ఉదయం విద్యార్థులు తమ కోర్కెలు వ్రాయబడిన అట్టలతోను, నినాదాలు చేస్తూ పట్టణ ముఖ్యవీధులనుండా పెద్ద ఊరేగింపు జరిపారు. ముఖ్యమంత్రి దగ్గరికి వెళ్లి విద్యార్థుల కోర్కెలను పరిశీలించవలసిందిగా విజ్ఞప్తి చేయడానికి పట్టణ ప్రముఖులతో ఒక సంఘాన్ని ఏర్పాటు చేయడానికి నిన్న ఊరేగింపు అనంతరం జరిగిన సమావేశంలో నిర్ణయించారు.

అనంతపురం ప్రభుత్వ కళాశాల విద్యార్థులు కూడా ప్రజా సానుభూతి నాశించి నినాదాలతో గత కొద్ది రోజులుగా సాయంత్రం పట్టణ వీధులనుండా ఊరేగింపు జరిపారు. కాలేజి విద్యార్థుల సమ్మె యిప్పటికి 26 రోజులనుండి సాగుచున్నది. శ్రీ శారదా విశ్వవిద్యాలయ అధికారులు, కళాశాల ప్రిన్సిపాల్స్ సమావేశం వల్ల ఫలితంగా తమ కోర్కెలీడేరగలవని విద్యార్థులనించారు. కాని ఆ విషయమేమీ బయటపడలేదట. విశ్వవిద్యాలయాధికారులు ఉదాసీనతకు విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

పెళ్లి సందర్భంలో నమ్మకద్రోహం

నిందితునికి శిక్ష తగ్గింపు: 200 జరిమానా విధింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 10: ఒక స్త్రీని మోసగించిన వేణుగోపాల్ అనే వ్యక్తికి పేరర్థంగా పేర్కొన్న అప్పటి ఆరవసిటీ మేజిస్ట్రేటు శ్రీమతి మంగళాంబ తీర్పును ఖాయంచేస్తూ అడిషనల్ సెషన్స్‌జడ్జి శ్రీ భాస్కర్‌రాజు నేడు తీర్పుయిచ్చారు. అయితే శిక్షను మాత్రం రు 200 జరిమానాకుతగ్గించారు.

వేణుగోపాల్‌కు మొదట్లో ఒక సంవత్సరం కఠినశిక్ష పడ్డది.

పేరర్థునికి తేలికశిక్ష విధించటం చాలదని శ్రీ భాస్కర్ రాజు చెప్పారు.

నిందితుడు చాలా సంవత్సరాలు తనతో కలిసిఉన్నట్లు బంధువులతమను భార్యాభర్తలమాదిరి భావించినట్లు ఫిర్యాదీఅయిన పంకజమ్మ తెలిపింది అతనిని వివాహమాడ దలచినట్లు ఫిర్యాదీచెప్పింది. కాని నిందితుడు ఎప్పటికప్పుడు ఏదో సాకులు చెప్పి వివాహాన్ని వాయిదా వేసేవాడు. అభ్యర్థుకు అతడు తనకునచ్చిన యింకో అమ్మాయిని పెళ్ళిచేసు కుంటన్నట్లు పంకజమ్మకు బాబ్రవాతాడు.

నిందితుడు, ఫిర్యాదియొక్క అమాయకత్వాన్ని అవకాశంగా తీసుకొని మోసగించాడని మేజిస్ట్రేటు పేర్కొన్నారు

నిందితుని తరపున న్యాయవాదులు శ్రీ కె. వి. సూర్యరావు, శ్రీమతి జయశ్రీ సారథి వాదించారు.

డాక్టరు పటాభి స్కాలర్ షిప్పు

ఆంధ్ర విశ్వకళాపరిషత్తులో వారి కుమారులచే ఏర్పాటు

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్టణం, జనవరి 10: క్షత్రియులు డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి కోరికను అనుసరించి, వారి కుమారులు ఆంధ్ర విశ్వకళాపరిషత్తులో డాక్టరుగారి పేర నిధిని స్థాపించుటకు రూ 10,000 కళాపరిషత్తుకు అందజేశారు.

ఈ నిధి గూడ రాబడి మెడికల్ విద్యార్థికి ఉపకార వేతనంగా సహాయపడుతుంది.

తెలంగాణా స్వతంత్ర పార్టీ అభ్యర్థులు

లోక్‌సభ, శాసనసభలకు కొందరి పేర్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 11: తెలంగాణానుండి లోక్‌సభకు, శాసనసభకు తమ పార్టీ అభ్యర్థులుగా స్వతంత్రపార్టీ అనూదించింది.

లోక్‌సభకు అభ్యర్థులు

నిజాంబాద్: శ్రీ బి. యల్. యన్. శాస్త్రి, బిళారాబాద్: శ్రీ రంగాపురం రాములు; మహబూబాబాద్: శ్రీ కె. వరసింహారెడ్డి, గద్వాల: శ్రీ బి. పద్మశేఖర్ రెడ్డి; మెదక్: శ్రీ యల్. నరహరి గౌడ్; ఖమ్మం: శ్రీ కె. సత్యనారాయణ.

అసెంబ్లీ అభ్యర్థులు

హైదరాబాద్ జిల్లా:

సికింద్రాబాద్ నగరం: శ్రీ యం. శంకరయ్య, సికింద్రాబాద్ కంటోన్మెంటు: శ్రీ కె. శేషగిరి రెడ్డి, పరి. శ్రీ జి. వరసింగరావు; తాండూరు: శ్రీ టి. కృష్ణారెడ్డి; బిళారాబాద్ (రిజర్వు): శ్రీ పి. చంద్రయ్య; ముషీరాబాద్: శ్రీ కె. కోర్ దత్తు.

వరంగల్లుజిల్లా:

ములుగు: శ్రీ పి. బాబురావు రెడ్డి; మహబూబ్నగర్: శ్రీ ఎస్. సత్యనారాయణ; వరపంపేట: శ్రీ జి. నారాయణరావు, పర్కాల (రి): శ్రీ జి. సుదర్శన్; చలందర్ల: శ్రీ యం. వీరాస్వామి; వరంగల్లు: శ్రీ డి. వెంకటయ్య.

మహబూబ్ నగర్ జిల్లా:

కొడంగల్లు: శ్రీ కె. రుక్మారెడ్డి; కల్వకుర్తి: శ్రీ బి. సుశ్యాలు; మహబూబ్ నగర్: శ్రీ యల్. యల్. రెడ్డి

నిజామాబాద్ జిల్లా: నిజామాబాద్: శ్రీ కె. శేషారావు.

మెదక్ జిల్లా:

కత్వేల్ (రిజర్వు): శ్రీ బాలయ్య, నారాయణ్‌ఖేడ్: శ్రీ కాసు వరప్రసాదరావు రెడ్డి, జహీరాబాద్: శ్రీమతి లతీఫున్నీసా బేగం, దోమ్మట్: శ్రీ ఎ. చక్రపాణి

ఖమ్మంజిల్లా. పాల్వంచ: డాక్టర్ జి. వెంకటరత్నం, బూర్గంపాడు: శ్రీ బి. నాగుమయ్య; భద్రాచలం: శ్రీ యం. ఆర్. కె. చౌదరి.

కరీంనగర్ జిల్లా-కరీంనగర్: శ్రీ యం. ఎ. బారీఖురాషీ, జగిత్యాల: శ్రీ యం ఎ. బారీఖురాషీ; చొప్పదండి: శ్రీ కె. వరసింహులు; మేడ్పల్లి: డా॥ టి. మల్లయ్య, పెద్దపల్లి (రిజర్వు): శ్రీ జి. హనుమయ్య (పత్నమ్నాయ అభ్యర్థి శ్రీ ఏ. కొండయ్య); ఇందుర్తి: శ్రీ కె. రాజశేఖరం.

వరంగల్ జిల్లా: జేడర్‌కొండ (రిజర్వు) శ్రీ యస్. పుల్లయ్య, చిన్నకొండూరు: శ్రీ జి. నారాయణరెడ్డి.

ఇంతవరకు లోక్‌సభకు 6 గురిని, శాసనసభకు 32 మందిని అభ్యర్థులుగా అనూదించారు.

కెన్యా రాజకీయ పక్షాల చర్చలు విఫలం

కెన్యాటా గైరు హాజరు ఫలితం

నైరోబి, జనవరి 9. కెన్యా ఆర్థిక పరిస్థితిని, కెన్యా ఆఫ్రికన్ నేషనల్ యూనియన్ కెన్యా ఆఫ్రికన్ డెమొక్రటిక్ యూనియన్‌ల మధ్య సంబంధాలగురించి చర్చించడానికిగాను ఉభయ పక్షాలవారుపల సమావేశం నేడు శ్రీ జోమో కెన్యాటా హాజరవనందువల్ల ప్రారంభం కాలేదు.

బుద్ధిపూర్వకంగా తాము సమావేశానికి రాలేదన్న అపవాదు నిజంకాదని, కెన్యాలోని ఒక ప్రాంతంలో పర్యటించి తిరిగివచ్చేటప్పటికి అలస్యమయిందని శ్రీ కెన్యాటా తెలియజేశారు.

దేశఆర్థిక పరిస్థితిని ఉభయపక్షాల సన్నిహితసంబంధాలను మెరుగుపరచడానికి ఉద్దేశించబడిన ఈ సంభాషణలు ఇంతకు మునుపు మూడు సార్లు వాయిదా పడ్డాయి

లారీ క్రిందపడి బాలుని మృతి

మద్రాసు, జనవరి 11: కోడంబాకం రైల్వే గేటుదగ్గర నిన్న కుమార్ (6) అనే పిల్లవాడు లారీక్రింద పడ్డాడు జనరల్ ఆస్పత్రిలో చేర్చిన కొద్ది గంటలకే చనిపోయాడు.

ఆఫ్రికా జాతీయ కాంగ్రెసు కాయపడు శ్రీ హారీకుంబులా 1958 ఆగస్టులో పార్టీ వారి కమహాసభలో పుపన్యసించినపుడు ఆయన కలకురు తర్జుమాదారులలో ఒకరుగా జీయు కడు కనుపించాడు. అతను బూడిదరంగు సూటిగీరతో కాస్త సూటు ధరించివున్నాడు. చాలా ఉత్సాహంగానూ, నుంచి పట్టుతోను, ఆ ఉపన్యాసాన్ని చిలేంబా భాషలో తర్జుమా చేశాడు. ఉత్తర రొడీషియాలోని ఉత్తరాదిన ఆ భాష వాడుకలో వున్నది. అతనిపేర కెన్నెత్ కవుండా,

అతను బహుశాలో ఆఫ్రికన్ జాతీయ కాంగ్రెసుకు ద్వితీయశ్రేణి బాధ్యతాయుత వ్యక్తిగా ఆ సమావేశం నంతరం నిర్ణయింపబడతాడని ఎవరూ అనుకోలేదు. స్వయంపరిపాలన పొందిన దండంలో తనాదు అతను ప్రముఖమైన కీలకపాత్ర నిర్వహించగలడని కూడా ఆశాడు ఎవరూ భావించలేదు.

యునైటెడ్ నేషనల్ ఇండిపెండెన్స్ పార్టీకి అతను ప్రముఖ జాయకుడు. ఈ పార్టీ బలీయమైనది. విస్తృతమైనది. కవుండా ఒక మతాధికారి కుమారుడు. అయనపేరు రెవ. డేవిడ్ కవుండా. ఉత్తర రొడీషియాలో ఆయన మొదటి మత ప్రచారకుడు. బుబ్యా అనే చోట పర్చి అఫ్ స్కాట్లండ్ మిషన్ నెలకొల్పాడు.

కెన్నెత్ 1924 ఏప్రిల్ 28న జన్మించాడు. అతని తల్లి హెలెన్ జీవించే వున్నది. ఆమె మధ్య ఆఫ్రికాలో మొదటి ఆఫ్రికన్ మహిళా అధ్యాపకులలో ఒకరు. కెన్నెత్ కవుండా 1948

లో పాఠశాల విద్య ముగించాడు. స్వగ్రామంవెళ్ళాడు. కొలంగేట్లు ఉపాధ్యాయుడుగా పనిచేశాడు.

1947 సెప్టెంబరులో పరిసరప్రాంతాలు చూడాలని ముచ్చటపడ్డాడు. మిత్రుని ఆహ్వానంపై టాంగన్యికా వెళ్లి చూసి వచ్చాడు. కొద్దివారాలయాక దక్షిణ రొడీషియా వెళ్లాడు. అక్కడి పరిస్థితులు మొదటిసారిగా అవగాహన చేసుకోగలిగాడు.

1948 జనవరి ఆఖరుకు తిరిగివచ్చాడు. కాని డబ్బు తక్కువయింది. తొడుక్కున్న కోటు, వాయిద్య పరికరం గిటార్, లలో కోటును అమ్మివేయాలని నిశ్చయించాడు.

కాగిగనుల ప్రాంతమయిన బింగోలా వద్ద సహాయసంక్షేమ అధికారిగా పని చేశాడు. కాని త్వరలోనే బదిలీపంతులుగా వెళ్లి చేరాడు, ముఫులిరా అనే చోట. అక్కడ 1949 మధ్యవరకు వున్నాడు. విశ్రాంతి తిరిగివచ్చి పొలం దున్నుకుందామను కొన్నాడు, కాని మళ్ళీ పంతులుగానే వుండిపోయాడు.

తేలాగా కవుండాలో ఉత్తరరొడీషియా ఆఫ్రికన్ కాంగ్రెసుపట్ల ఆకర్షితుడవుతున్నాడు. రాగిగనుల ప్రాంతంవద్ద ఒక శాఖను స్థాపించి తిరుచు పరిసర గ్రామాలకు వెళ్లి ఉపన్యాసాలిచ్చి వస్తూంటేవాడు.

1951 ఆగస్టు జాతీయ కాంగ్రెసు శాఖలను విరివిగా నెలకొల్పాడు. బహుశాలో ఆ ఏడే జరిగినపార్టీ వార్షికమహాసభకు తనశాఖ ప్రతినిధిగా వెళ్లాడు. ఈ సమావేశంలోనే హారీకుంబులా ఆఫ్రికన్ జాతీయ కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నికయారు.

ఆ మరుసటి ఏడు కవుండా జాతీయ వాదంగురించి బాగా ప్రచారం గావించాడు. విరామం అంటూ ఎరుగడు. తిరిగి ఆ ఏడు కూడా ప్రతినిధిగా ఎన్నికయాడు. కుటుంబం సంగతి కూడా పట్టించుకోకుండా సైకిలుమీద జాలంగు సామాన్లు వేసుకుని ఊళ్లె వెంట తిరుగుతూ వుండేవాడు.

ఒకసారి ఉద్వృతంగా ప్రవహిస్తున్న వాగును దాటటానికి ఒక దూలాన్ని సహాయం చేసుకున్నాడు. సైకిలు 1958 లో పార్టీ మహాసభలో కుబులాపు తర్జుమాదారుగా వ్యవహరించి నప్పుడు కవుండా అస్థితిలో వున్నాడు.

జాతీయ కాంగ్రెసు, సెక్రటేరియటును బళపరచుకోగలిగినప్పుడు కేవలం నామమాత్రంగా వుండేది అది. కార్యాలయంలోపల ఇల్లు వదిలేశాడు. అందర్నీ అడిగాడు, వారు తిరస్కరించారు. చివరకు తను వుండటానికి ఒక పాక దొరికింది. మూడునెలలున్నాయి ఒకదాంట్లో కార్యాలయం పెట్టాడు మిగతా రెండూ తన కుటుంబాకరాలకు వినియోగించుకున్నాడు.

ఆ చిన్న గదిలోనే ఎక్కువ పనేపు, తరుచు అర్ధరాత్రివరకు, ఏదో పనిచేసుకుంటూనే వుండేవాడు. క్రమంగా అనేకమంది అనుచరులు ఏర్పడ్డారు. తీరికలేనంతగా వారు సహాయపడుతూ గానూ. మూడు మూలలకు వెళ్లి జాతీయ ప్రచారం చేసేందుకు మరింతగా కార్యకర్తలు కావాలని వెతకసాగాడు. ఒక వార్తాపత్రం వెలువరించాడు. దానిని ప్రభుత్వం అపివేయాలని ప్రయత్నించింది. కానిక్రమంగా అది వార్తాపత్రికరూపం ధరించింది కాంగ్రెసు సర్క్యులర్ అని పేరుపెట్టి జాతీయవాదంతోపాటు మత విషయాలు, విద్యానభివృద్ధి,గురించి వ్రాయటం మొదలెట్టాడు.

శ్రీ కవుండా మహాత్మాగాంధీ రచనలు అంటే చాలా ఇష్టం. ఆయన విధానాలు ఎంతో నచ్చాయి. హింస, దౌర్జన్యాలకు, తావు లేకుండాసహాయ నిరాకరణ ఆచరణలో పెట్టసాగాడు. కషాయి దుకాణాలను, ఇతర అంగళ్లను, బహిష్కరించాడు. అది జయప్రదమైంది.

కవుండా కార్యాలయంలో నిషిద్ధ రాజకీయపత్రం ఒకటి దొరికింది. అందుకని అతన్ని శ్రీ కుంబులాతోపాటు జైలులో పెట్టారు. జైలు జీవితం చవిచూశాడు. కనుక బహు నిరాడంబరమైన జీవితాన్ని గడపదలచాడు. ధూమపానంచేసే అలవాటులేదు. పైగా కాఫీ హారీ. అతన్ని విందుకు పిలవడం చాలా కష్టంగా వుండేదని లండన్‌లోని ఒక యూరోపియన్ మిత్రుడు ఫిర్యాదు చేసాడు.

1957 కవుండాకు - కుంబులాతో విభేదాలొచ్చాయి. ఆ ఏడే కవుండా బ్రిటన్ సందర్శించాడు. తిరిగి డిసెంబరులో వచ్చేసరికి పార్టీ మహాసభ జరుగుతోంది. పత్రికలు కవుండాపట్ల మరింత శ్రద్ధ చూపాయి ఇక ఆ తరువాత కవుండా తనను కూలద్రోయడానికి కుట్ర పన్నాడంటూ కుంబులా ఆరోపించాడు. ఈ ఆరోపణ అబద్ధమని, తాను విశ్వాసంగానే వుంటానని కవుండా హామీ నిచ్చాడు, కాని మరుసటి ఏడు ఇద్దరూ తెగతెంపులు చేసుకోవటం తప్పలేదు.

1958 లో కాంగ్రెస్ మహాసభలన్ని బ్రిటన్ ఏర్పాటుచేసింది. జాతీయ కాంగ్రెసు కొన్ని ప్రతిపాదనలుచేసింది దానిపై జరిగిన చర్చలలో కుంబులా చాలా బలహీనుడైన జాతీయవాదుగా కాంగ్రెసులో భావించారు. జాతీయ కాంగ్రెసు ప్రతిపాదనలను బ్రిటన్ తిరస్కరించింది. పైగా ఎదురు ప్రతిపాదనలు చేసింది. దాని నమసరించి బలవంతపెట్టిన తెల్లవారి పాలన కొనసాగుతుంది ఆఫ్రికన్ ప్రాతినిధ్యం మాత్రం పెరుగుతుంది. ఉత్తర దక్షిణ రొడీషియాలను న్యాసా లాండ్‌తో కలిపి వేస్తారు.

కుంబులాకు ఎటూ తోచలేదు. పార్టీలో విభేదాలు, చీలికలు, ఎక్కువయాయి. విడిపోయిన వర్గానికి కవుండా నాయకుడుగా ఎన్నికయాడు. అనుచరులు హేమాహేమీల వంటివారు క్రొత్త పార్టీపేరు జాంబియాఆఫ్రికన్ జాతీయ కాంగ్రెసు. వచ్చే ఎన్నికలను బహిష్కరిస్తామంటూ ఇది ప్రకటించింది. 1959 మార్చిలో అల్లర్లు జరుగుతాయంటూ ఈ సంస్థను ఉత్తరరొడీషియా ప్రభుత్వం నిషేధించింది. తెల్లవారి పరిపాలనను అరెస్టుచేసింది. కవుండాను పోస్టుగీసు అంగోలా పరిహద్దున ఒక చాకిలోపజేశారు. అక్కడ కవుండా తీవ్రంగా జబ్బుపడ్డాడు. ఇంచుమించు ప్రాణాలు పోవలసింది. ఈ లోగా అతనిపై ఒక అభియోగం దాఖలుచేశారు. ఆఫ్రికన్ సహకారం ఏర్పరచాడట. 9 నెలల శిక్ష విధించారు 1960 జనవరిలో విడుదలయాడు. ఈ లోగా యునైటెడ్ నేషనల్ ఇండిపెండెన్సు పార్టీ ఒకటి ఏర్పడింది. అందులోచేరి జాయకుడయాడు 1959 లో మొలకెత్తిన ఆశేక చిన్నముక్కలు ఇందులో విలీనమయాయి. ఆఫ్రికన్ జాతీయ కాంగ్రెసునుంచి చీలిన వర్గం కూడా వచ్చిచేరింది.

ఈ పార్టీ పుట్టినప్పట్నుంచీ 1960 ఆక్టోబరు నాటికల్లా స్వాతంత్ర్యం కావాలని కోరింది. ఇంటేరా అది నినాదంగా మారింది. ఏప్రిల్ లో అమెరికా పర్యటనకు కవుండాకు ఆహ్వానం వచ్చింది. 1961 లో తిరిగి ఆహ్వానించాడు. "అహింసావాది, స్వాతంత్ర్యం కోసం జేలాన్ని పడిపిస్తున్న జేశభక్తుడు' అంటూ అమెరికన్ పత్రికలు ప్రశంసించాయి ప్రజాస్వామిక రాజ్యాంగాన్ని కవుండా కోరుతున్నారు. అహింసావాదం ప్రచారం చేశాగు. అక్టోబరులోగా స్వాతంత్ర్య ప్రజానికి బ్రిటన్ నిరాకరించింది అయితే క్రొత్త రాజ్యాంగం గురించి చర్చలు జరుగుతాయని తెలిపింది. 1960 డిసెంబరులో చర్చలు జరిగాయి. ఫిబ్రవరిలో బ్రిటన్ శ్వేతపత్రం ప్రకటించింది. 45 మందితో శాసనమండలి ఏర్పరుస్తామని తెలిపింది. ఎరుపజాబితా, బిగుపజాబితాలకు అర్హతలను కూర్చింది.

మిశ్రమజాతులగల లిబరల్ పార్టీ మినహా అన్నీ ఈ పథకాన్ని ఖండించాయి. అధికారంలోవున్న యునైటెడ్ ఫెడరల్ పార్టీ ఒత్తిడియూలంగా బ్రిటన్ మరోసారుసమావేశాలకు కొన్ని ప్రతిపాదనలు చేసింది. అవి కవుండాకు, అతని పార్టీకి ఏమాత్రం నచ్చలేదు దానితో పార్టీ మహాసభలో కవుండాకు పూర్తి అధికారం ఇచ్చారు, సహాయ నిరాకరణోద్యమం సాగించమని.

బ్రిటిష్ ప్రభుత్వ వైఖరివల్ల అసమానం ప్రబలి విధ్వంసకర్యలు ప్రారంభిమయాయి. రాగిగనుల ప్రాంతంలో యునైటెడ్ నేషనల్ ఇండిపెండెన్సు పార్టీని నిషేధించారు. పేలాది సైనికులను పంపారు. తేలోగా రాజ్యాంగ చర్చలు ప్రారంభించడానికి కవుండా మళ్ళీ అవకాశం సంపాదించాడు బ్రిటన్ లొంగిపోతున్నంగుకు రాయ్ వెలెన్‌స్కీ మండిపడ్డాడు 1961 డిసెంబరులో బ్రిటను రెజిఫాల్డ్ మాడ్లింగను పంపింది తుదినిర్ణయం చేయమని

1961 లో పోరాటం పంకతి అలా వుంచి, పార్టీని కుదుటపరచి బలపరచుకోవడానికి కవుండాకు వీలుచిక్కింది ప్రముఖ ఆఫ్రికనుజాతీయనాయకుడుగా పేరుపొందాడు. పైగా ఘనా, భారతు, ఎథియోపియా, టాంగనీకా, లైబీరియా ఆఫ్రికేతలతో సంబంధాలు ఏర్పరచుకుంది.

ఆఫ్రికన్ ప్రముఖులు:

కెనెత్ కవుండా

ఉత్తర రొడీషియా నాయకుడు

[ఉత్తర రొడీషియాలో ఇటీవల సంభవించిన కల్లోలానికి కారణం మారిన రాజ్యాంగానికి ఆఫ్రికన్లు వ్యతిరేకతే నని చెపుతున్నారు. ఈ ప్రతిఘటనకు అధ్వర్యం వహించేది శ్రీ కెనెత్ కవుండా. ఈయన మధ్యేమార్గి వాది. అహింసావాదుడు. యునైటెడ్ నేషనల్ ఇండిపెండెన్స్ పార్టీకి నాయకుడు. ఈయన మన పత్రికల్లో, భావాలను, శ్రీ ముకుటా ఈ రాజ్యాంగంలో వివరంగా పేర్కొంటున్నారు. ఉభయులు చన్నిహితులు; పైగా పార్టీ వ్యవస్థాపకులు. అదీగాక శ్రీ ముకుటా లండనులో నెలకొనే "ఆఫ్రికన్ మెయిల్" పత్రిక సంపాదకుడు.]

శ్రీ టిటస్ ముకుటా

భుజాన వేసుకుని జాగ్రత్తగా అడుగిడి పైపుకు నడిచాడు. మరోసారి పైకిలు నుంచి జారాత్తగా దిగాడు. కారణం? ఎదురుగా సింహం ప్రత్యక్షమైంది. గంటసేపు అలాగే దానికంటే నిలబడి చూశాడు. చివరకది తనదారిన తాను పోయింది.

ఈ సభలలో తరుచు తన గైటారుతో పాటుపాడుతూ వుండేవాడు. నీగ్రో దెయ్యాలు, దేవుళ్లు, కష్టులు గురించి ఎక్కువ ఇష్టంగాపాడేవాడు. బోలెడు రాజకీయ గేయాలుకూడా రచించాడు.

1958 లో పార్టీ మహాసభలో కుబులాపు తర్జుమాదారుగా వ్యవహరించి నప్పుడు కవుండా అస్థితిలో వున్నాడు.

1947 సెప్టెంబరులో పరిసరప్రాంతాలు చూడాలని ముచ్చటపడ్డాడు. మిత్రుని ఆహ్వానంపై టాంగన్యికా వెళ్లి చూసి వచ్చాడు. కొద్దివారాలయాక దక్షిణ రొడీషియా వెళ్లాడు. అక్కడి పరిస్థితులు మొదటిసారిగా అవగాహన చేసుకోగలిగాడు.

1948 జనవరి ఆఖరుకు తిరిగివచ్చాడు. కాని డబ్బు తక్కువయింది. తొడుక్కున్న కోటు, వాయిద్య పరికరం గిటార్, లలో కోటును అమ్మివేయాలని నిశ్చయించాడు.

కాగిగనుల ప్రాంతమయిన బింగోలా వద్ద సహాయసంక్షేమ అధికారిగా పని చేశాడు. కాని త్వరలోనే బదిలీపంతులుగా వెళ్లి చేరాడు, ముఫులిరా అనే చోట. అక్కడ 1949 మధ్యవరకు వున్నాడు. విశ్రాంతి తిరిగివచ్చి పొలం దున్నుకుందామను కొన్నాడు, కాని మళ్ళీ పంతులు

దేశంలో భగవద్భక్తికి, ఆస్తికతకు ప్రత్యక్ష నిదర్శనం వేదల విరాళాలే

శ్రీశైల నిధి రు 100000 చెక్కు స్వీకరిస్తూ ముఖ్యమంత్రి స్పష్టీకరణ: ఆంధ్రపత్రికకృషి ప్రశంస

దేశోద్ధారకుని స్వప్నం ఫలించిందని ప్రముఖుల జోహార్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 11:

"శ్రీశైల మహాక్షేత్రోద్ధరణకు 'ఆంధ్రపత్రిక' ప్రారంభించిన నిధికి కడుబీదలైనవారుకూడా నయాపైసల నుండి రూపాయలవరకు విరాళాలు ఇవ్వడముచూస్తే ఈ దేశములో నాస్తికత్వానికి తావులేదని, ఆస్తికత్వానికే ప్రజలు అంటిపెట్టుకొనివున్నారని రుజువు అవుతుంది. భగవంతునిపై ప్రజలకుగల అచంచలమైన భక్తి శాస్త్రవ్యాపారకు చలనములేదుఅని తెలుస్తోంది" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నిన్నసాయంత్రము ఇక్కడి ఉద్ఘాటించారు.

శ్రీశైల మహాక్షేత్ర జీర్ణోద్ధరణకు ఆంధ్రపత్రిక సేకరించిన లక్ష రూపాయలనిధి సమర్పణోత్సవ సందర్భమున రాజధాని నగరమందలి జూబ్లీహిల్లో నిన్న సాయంత్రము కానన్‌పరిషత్ ఆడ్యుతుల పద్మభూషణ్ శ్రీ మాడపాటి హనుమంతరావుగారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. సమావేశములో ప్రసంగించిన వ్యక్తులందరు దేశోద్ధారుని మధురస్వప్నము ఈనాటికి ఫలించిందని, దేశోద్ధారక కాశీనాథుని వాగ్దేవరావుగారి అడుగుజాడల్లో ప్రస్తుత ఆంధ్రపత్రిక సంపాదకులు శ్రీ శివలెంక శంభుప్రసాద్, వారి కుమారుడు సహచరవారపత్రిక సంపాదకులు శ్రీ శివలెంక రాధాకృష్ణగారలు ఆంధ్రపత్రికవ్యవస్థాపకులు అర్పించిన కీర్తిప్రతిష్ఠలను ఇనుమడింప కృషిచేస్తూ వుండటము ప్రశంసనీయమని వారికి సమోవాకాలు అర్పించారు.

ఆంధ్ర సచిత్రవారపత్రిక సంపాదకులు శ్రీ శివలెంక రాధాకృష్ణ ఆంధ్ర పత్రిక సేకరించిన లక్ష రూపాయల చెక్కును ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యకు హర్షధ్వానాల మధ్య, కరతాళ ధ్వనులమధ్య సమర్పించారు.

ముఖ్యముగా అలంకరించబడిన వేదిక పై శ్రీధనరాజు త్రిశర్గ చిత్రపటానికి, శ్రీ ధనరాజు ముల్లి కొగ్గుల పూలాదులు చక్కగా జరగటానికి శ్రీ శైలములో 40 ఎండ్ల క్రితమే పూజా సమితి నేర్పరచిన ఆంధ్రపత్రిక వ్యవస్థాపకులు కాశీనాథుని వాగ్దేవరావు చిత్రపటానికి వాగ్దేవరావు చిత్రపటానికి సచిత్రవారపత్రిక సంపాదకులు శ్రీ రాధాకృష్ణ పుష్పహారాలు సమర్పించి పుష్పహారాలు సమర్పించి పుష్పహారాలు అర్పించారు.

సభా కార్యక్రమము శ్రీ తిర్మల శేషాంతి శ్రీ అనుములు రామ జాధి శాస్త్రిగారు 'సంధ్యారంభి విజృంభితాం' అని శివానందలహరిలోని అదిశంకరుల శ్లోకముల పఠనముతో ప్రారంభమైంది.

ముఖ్యమంత్రి నిధి సమర్పణ పుష్పహారం అందర్పించిన ప్రసంగిస్తూ ఇలా అన్నారు. ఇదేదు ఎంతో సంతోషకరమైన పర్వదినము. ఆంధ్రపత్రిక సంపాదకులు శ్రీ శంభుప్రసాద్ గారు శ్రీశైల మహాక్షేత్ర జీర్ణోద్ధరణ కార్యక్రమ నిర్వహణకు లక్షరూపాయలు భక్తులమధ్య సేకరించిన మీ మహత్తర కృషిని అభినందిస్తున్నాను. ఈ పుణ్యకార్యానికి ఇప్పుడు ఆంధ్ర పత్రికాధిపతులు శ్రీశైల క్షేత్ర జీర్ణోద్ధరణకు తాము సేకరించిన లక్షరూపాయలచెక్కును ముఖ్యమంత్రికి చేసు అధ్యక్షతన సమర్పించబడింది. ఈ రెండు సందర్భాలు ప్రజాహితకార్యాలకు సంబంధించిన వన్నీ వేళలే అవడము శుభసూచకం నిజముగా సర్వకారణము.

'ఆంధ్రపత్రికను స్థాపించిన దేశోద్ధారక కాశీనాథుని వాగ్దేవరావు పంతులుగారిని చిన్నతనమునుండి అవిరామ పరిశ్రమ - పరిజ్ఞానము వున్నవి వారు మొదట బొంబాయిలో ఆంధ్రవాణి పత్రికను నెలకొల్పి తాము సేవచేయడమేగాక వ్యాపారి నిరర్థకులలో ఒకరుగా గౌరవింపబడుతూ ప్రతిష్ఠగాంచారు. ఆరోజులో అంటే దాదాపు 50 ఎండ్ల క్రిందట సేమ పరంపరలుగా విద్యార్థులాళులే చిన్న ఉద్యోగము చేస్తూ వుండేవాడని. పెంపు రు 40 లు తీరిన వచ్చేది. శ్రీ వాగ్దేవరావు పంతులుగారు మన్న వ్యాపారం ప్రారంభమని ప్రోత్సహించడమేగాక దారి కూడు కూడు కూడా అందజేయడము ముదావహము కలిగినవారు ధనవంతులు ఏ పని చేయగా పాయలు విరాళము ఇవ్వడము గొప్ప సంగతికాదు. కాని నిరుపేదలైనవారు, పామాన్య కుటుంబీకులు, పామాన్య ప్రజలు, కార్మికులు పయాపైన మొదలుకొని ఉడ కాధికి విరాళాలు ఇవ్వడము భారతదేశములో ఆస్తికత్వానికి చిహ్నము నాస్తికత్వానికి ఈ పవిత్రమైన భారతదేశములో నాకు ఏ మాత్రము లేదని ఈనాడు రుజువు అయింది ఆంధ్రపత్రిక సంపాదకులు శ్రీ శివలెంక శంభుప్రసాదు గారి కృషి ప్రశంసనీయమన్నారు.

శ్రీ అనుముల రామజాధి శాస్త్రి ప్రసంగిస్తూ ఇలా అన్నారు: "భారతీయులో శ్రీ శైల మహాక్షేత్రాన్ని ప్రధాన క్షేత్రముగా భావించారు 'శ్రీ శైలం' అని మనము నిత్యము సంకల్పములో సంస్మరిస్తూ ఉంటాము. ఈ మహాక్షేత్ర సామాన్యావరణ బలవ జనులకు ముక్తి, భుక్తి కూడా లభించుతాయి ఈ క్షేత్రముకంటే విరా గాము మరొక్కడా లేదు. ఈ క్షేత్రోద్ధరణకు ఆంధ్రపత్రిక చేపట్టిన పవిత్ర కార్యక్రమము బలవ నిత్యోద్యమయానికి దీటు కలిగింది. ఇందుకు 'ఆంధ్రపత్రిక' వారిని ఎంతైనా ప్రశంసించాలి."

తెలంగాణా దేవాదాయాల అధిపతి రాజా త్రియంబక్‌లాల్ మాట్లాడుతూ జీర్ణోద్ధరణ కృషిని ఆంధ్రపత్రిక వారి అమూల్యమైన సేవను కొనియాడారు.

ఆంధ్రపత్రిక ప్రతినిధి శ్రీ వి. ఆర్. కృష్ణగారు పుష్పహారము బయలుదేరుతూ కాలాలు కొండించుతూ అర్థికమంత్రి శ్రీ కొసు బ్రహ్మానంద రెడ్డి, విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావుగారలు పంపిన సందేశాలు చదివారు.

జీర్ణోద్ధరణ సంఘాధ్యక్షులు, ప్రజాశిక్షాశాఖ మంత్రి అయిన శ్రీ పి. జగన్నాథ రంగారెడ్డి పంపిన సమర్పణ గానించుతూ, అడగినంతనే వచ్చిన కార్యముగా స్వీకరించి విధి సేకరణకు పూనుకొని జయప్రదముగా నిర్వహించిన 'ఆంధ్ర పత్రిక' సంపాదకులు శ్రీ శంభుప్రసాద్ గారికి కృతజ్ఞత తెలిపారు. శ్రీ రంగారెడ్డి ఇంకా ఇలా అన్నారు: "మంచి కార్యక్రమాలు చేపట్టి, నిర్వహించడములో ఆంధ్ర పత్రికకు పక్షపాతపాయమువున్నది. విధి ప్రారంభ సమయములో ముఖ్యమంత్రి ఎల్లాంటి ఆటంకి లేకుండా విధి సేకరణ జరగాలని ఆశిస్తాను పరిగా అలాగే జరిగింది. ఇందుకు 'ఆంధ్ర పత్రిక' అధిపతులను అభినందిస్తున్నాను."

శ్రీ శైల మహాక్షేత్రానికి తీర్థక్షేత్రం పేరు చెల్లుకొండప్పాములవారు మహారుద్రయాగము జరిపినప్పటి సంగతి చెప్పించారు. వారికి మరా ఈ సందర్భములో జ్ఞానవ్యాపారాలు తెలుపుతున్నామని అన్నారు శ్రీ రంగా రెడ్డి.

విధిని హాజరైనవారిలో ఈ క్రింది ప్రముఖులు వున్నారు: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాది పంపాయ్యతుడు శ్రీ కలిదిండి వెంకట్రామరాజు, శ్రీయుతులు దీక్షిత్ (ఆకాశవాణి డైరెక్టర్), హోంశాఖ కార్యదర్శి శ్రీ ఇల్లిందల రామారావు, న్యాయశాఖ కార్యదర్శి శ్రీ డి సూర్యనారాయణస్వామి కార్యదర్శి శ్రీ జి. వి. చౌదరి, విధాన పరిషత్ కార్యదర్శి శ్రీ యం సూర్యారావు, కె. కృష్ణమూర్తి, ఖండవల్లి లక్ష్మీరంజనం దేవుల పల్లి కృష్ణశాస్త్రి, కొటూరి వెంకటేశ్వరరావు, అప్పూరి రామకృష్ణారావు, దేవులపల్లి రామానుజరావు, పండిత రాధాకృష్ణ, రామచంద్ర అజాద్, పండిత బొబ్బిలి లక్ష్మణాచారి, పులిజాలలక్ష్మణరావు, ఆనందరావు, వి. యం. కామమంతిరావు, మాదిగ దత్తాత్రేయులు, బిజామెల్ల సూర్యప్రకాశ్, కె. వి. రంగాచార్యులు, కందాళ వరసింహాచార్యులు, డా॥ పాకూరితిరుమలరావు, రావులపాటి మధుసూదనరావు, రమణాచార్, డి. వి. శాస్త్రి, కే. జి. శర్మ, కల్వ సూర్యనారాయణప్ప, బూరుగు ఈశ్వరయ్య, బెల్లె జగదీశ్వరయ్య, బమ్మ వెంకయ్య, తేలుకుంట వరదారి, కొటిభట్ల రామమూర్తి, పాలంకి వెంకటరామచంద్ర మూర్తి ప్రభృతులు.

శ్రీ పాలాంత్రి పురజనీకాంతరావు శ్రీశైల స్తోత్రములోని ఒక శ్లోకాన్ని గానము చేశారు. 'జయగణపతి' జాతీయ గీతాలాపనతో విధి సమర్పణోత్సవము జయప్రదముగా ముగిసింది.

కొత్తజీతాల స్కేళ్లను అమలు చేసే సూతం సవరణ

ఎన్. జి. ఓ.ల అభ్యర్థన: 12 వ తేదీన ఉద్యోగ సంఘాల సమావేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 10. ప్రతి ఉద్యోగి యొక్క సుదీర్ఘ జీతం కలుపుకొన్నట్లు ఉత్తరువు కాన్ఫరెన్సు జీతాన్ని విధి యిందడానికి వీలుగా కొత్తజీతాల స్కేళ్లను అమలుపరిచేటట్లు సూత్రాన్ని సవరించాలని ఆంధ్రప్రదేశ్ కాన్ఫరెన్సు ఉద్యోగుల సంఘం సూచించింది.

కొత్త జీతాల స్కేళ్లు అమలువల్ల ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరిస్తూ ఉద్యోగుల పొదుపు పథకాలను పరిశీలించి పరిష్కార మార్గం సూచించడానికి ఒక సంఘాన్ని నియమించాలని, వివిధ శాఖలలో ఉత్పన్నమయే సమస్యలను పరిశీలించడానికి శాఖలవారీ సిబ్బంది మండలులు, కార్యాలయ సిబ్బంది సంఘాలను ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు.

గత పదేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వాదాయం సూటికి సూడు పాళ్లు పెరిగిందని, జీవన వ్యయాన్ని అందుకోలేక అనేక కష్టనష్టాలకు లోనవుతున్న తక్కువ జీతపు ఉద్యోగులకు తగినంత పరిహారమిచ్చి తోడ్పడవలసినదని సూచించారు. కార్యాలయాలలో సిబ్బంది సంఖ్య భారీగా పెరిగిపోతోందని దీనిని ఆరికట్టవలసిన అవసరముకలదు అని వుందని తెలియజేశారు. ఇంగుకుగాను శాఖలవారీ నిబంధనాపరులను నూన్చు చేయాలని సూచించారు.

1958 కరణసంఘం నిర్ధారణలవల్ల అనేక ఇబ్బందులు ఉత్పన్నమయినవని క్రింది ఉద్యోగుల జీతాలకు జీవన వ్యయానికి పొంతన లేదని, పై ఉద్యోగుల జీతాల మధ్య వైషమ్యం తగినంత లేదని, విద్యార్థులకు, మైనర్ ఇరిగేషన్, చేపలు, తిదితరశాఖలలోని ఉద్యోగులకు కొత్త జీతాలవల్ల ప్రయోజనం కలుగలేదని వాపోగలరు. ఉద్యోగుల సంఘం ప్రతినిధి కోరారు శ్రీ చిక్కుడు తెలియజేశారు.

రేపు 12 వ తేదీన ఈ విషయాలన్నీ చర్చించడానికిగాను ప్రభాపరిధిలోనలో ఎన్. జి. ఓ సంఘం ఉపాధ్యాయుల సంఘం జాతీయ తిరిగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యాన ఒక సమావేశం జరుగుతున్నది.

నరసాపురం కళాశాల

రెండేళ్ల వరకు ప్రభుత్వం స్వాధీనం చేసుకొనదట

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్టణము, జనవరి 10: ఆంధ్రవిశ్వ కళాపరిషత్తు అధికారులు, ఆంధ్ర ప్రభుత్వం విద్యాశాఖవారు నరసాపురం కళాశాల - ఇంకా రెండు సంవత్సరాల వరకూ - ప్రభుత్వం స్వాధీనం చేసుకొనటకు వీలుపడదని తెలిపారు.

పరిశీలన దృష్ట్యా- నరసాపురం కళాశాల పరకమంగా లేదని, ప్రభుత్వం కళాశాల స్వాధీనం చేసుకోవాలని కిందటి నెలలో తీర్మానించగా, ఈ సమాధానము ప్రభుత్వానికి ఇచ్చింది.

'సత్యం, శివం, సుందరం రవీంద్రుని ఆశయం

శతజయంత్యుత్సవ సభలో ప్రముఖుల ప్రశంస

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 7: మహాకవి రవీంద్రనాథ్ టాగూర్ సాహిత్యములో పున్న అన్నివీధులలోను విహరించారు. ఆయన కళాధిక గ్రంథకర్త ఆయన ఇన్ని గ్రంథాలరచించినప్పుడు, వాటి అన్నింటిలోను అంతర్లీనముగా, సూత్రప్రాయముగావున్న ఒకఉదాత్త మైన ఆశయము ఒక్కటే! అది 'సత్యంశివం, సుందరం' అని విన్న ఆంధ్ర సారస్వతపరిషత్ ఆవరణలో జరిగిన ఒక సభలో ప్రసంగిస్తూ కార్టర్ గిరుగుడీశాస్త్రి చెప్పారు.

టాగూరు జయంతి పురస్కరించుకొని సందర్భముగా కాళ్ళ భట్టాచార్య స్మారక సమితి ఆధ్వర్యములో పరిషత్ ఆధ్యక్షులు శ్రీ గిరి సభకు అధ్యక్షులు శ్రీ మూలల బలోత్తమరెడ్డి అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర సాహిత్య అకాడమీ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు పదస్థులకు స్వాగతము చెప్పారు.

శ్రీ అబ్బూరి రామకృష్ణారావు ప్రసంగిస్తూ టాగూరు, తన రచనలలో లోకంలోని అన్ని సన్నివేశాలను చూపించారన్నారు. "ఆయన పూర్ణపురుషుడు ఆయన ప్రతిదర్శ కవిత్వము ఆయనకు బహుముఖప్రజ్ఞ ప్రతిబింబిస్తుంది ప్రతిభావంతుని చేయాలని, ప్రతిస్త్రీని పతివ్రతగా చేయాలని ఆయన కృషి చేశారు ఆయనజాతకాలు ప్రయోగయోగ్యమైనవి కావని ఒక అపవాదు వున్నది. ఇది కొంతవరకు నిజమేనని నా అభిప్రాయం ఆయన జాతకాలలో సంధిరోగమైన, ఉదాత్తమైన కవిత్వాన్ని నిండివున్నది పరిణతమైన బుద్ధిగల కళాకారుడు ఇంకా రెండు సంవత్సరాల వరకూ - ప్రభుత్వం స్వాధీనము చేయరాదు - ప్రభుత్వం స్వాధీనము చేయకపోవటకు వీలుపడదని తెలిపారు.

జరిగిన వాటినుంచి వున్న పరిస్థితులను సమీక్షిస్తు శ్రీ విన్నర్ పై నివేదిక తయారుచేశారు.

నిరశన వ్రతం

లియోపాల్డ్‌విల్లి, జనవరి 10: సమితి సైనికులకు పట్టుబడిన కటంగా సైనిక సిబ్బందికి చెందిన పదిమంది యూరోపియనులు తమ సెంటు తమ విడుదల చెయ్యాలని కోరుతూ నిరాహారదీక్ష సాగిస్తున్నట్లు తెలుస్తున్నది. వారిలో ఎనిమిదిమంది బెల్జియనులు. ఒకరు బ్రిటిష్ జాతీయుడు, ఇంకొకరు లక్షంబర్గ్ జాతీయుడు. మూడు జాతుల క్రింద వారి నిర్బంధము కొనసాగుతున్నారు.

తమ కిరాయి సైనికులను కాదని, అందుచేత తమను తక్షణమే విడుదల చెయ్యాలని యూరోపియనులు కోరుతున్నట్లు బెల్జియన్ రాయబారి కార్యాలయానికి పన్నీహక్కులైన వకాలు అందుతున్నట్లు కాయిటరీ విలేఖరి వ్రాస్తున్నారు.

గిజెంగా చేపార్లమెంటు ఆదేశం ధిక్కారం

కటాంగాపై గట్టిచర్య తీసుకొనేవరకు లియోపాల్డ్‌విల్లికి రానని అదౌలాకు లేఖ

లియోపాల్డ్‌విల్లి, జనవరి 10:

కొంగో పార్లమెంటు తనను వెంటనే, రాజధానికి తిరిగి రావలసిందని ఆదేశించినప్పటికీ స్టాన్లీవిల్లిలోనే తను వుండదలచినట్లు కొంగో ఉపప్రధాని శ్రీ ఆంటోయినీ గిజెంగా, ప్రధాని శ్రీ సైరిల్లీ అదౌలాకు పంపిన టెలిగ్రామ్‌లో పేర్కొన్నారు.

కటాంగాను తిరిగి కలుపుకోవాలని ప్రభుత్వం తనకు కాస్త కృషిచెయ్యాలని నవంబర్‌లో పార్లమెంటు చేసిన తీర్మానాన్ని పూర్తిగా తు. చ. తప్పకుండా పాటించేటట్లు లియోపాల్డ్‌విల్లికి తిరిగి రాదలచలేదని శ్రీ గిజెంగా విశదపరిచారు.

ఒరియెంటేల్ రాష్ట్రంలోనిద్రోహకర చర్యలు పాల్పడినందుకు పంజాయిటీ యివ్వడానికి 48 గంటలలో లియోపాల్డ్‌విల్లికి రావలసిందని పోయి వారంరోజుకు పార్లమెంటు తీర్మానించింది.

సాలిస్బరీకి లండన్ తాఖీదు

లండన్, జనవరి 10: రొడేషియాలో దిగజారడానికి అనుమతించిన తొమ్మిదిమంది యూరోపియనులు కిరాయి సైనికులేనా తెల్పవలసిందని రొడీషియా సమాఖ్య ప్రభుత్వాన్ని బ్రిటిష్ ప్రభుత్వం అర్థిస్తోంది.

పోయినవారం రాత్రి ఉత్తర కొడీషియాలోని విలింగ్ స్టేషన్‌లో 86 మంది యూరోపియనులతో విమానం దిగింది. వారిలో 27 మందివద్ద ప్రయాణ పత్రాలు సరిగా లేకపోవడం వారిని నిర్బంధించారు. కటాంగాలో పనిచేయడానికి అక్కడికి కిరాయి సైనికులను పంపినట్లు పనిచేస్తున్నారని వారిపై వచ్చిన ఆరోపణలు విచారణ జరుగుతున్నాయి.

కటాంగా అధికారిపై అమెరికా చర్య

వాషింగ్టన్, జనవరి 10: అమెరికాలోని కటాంగా సమాచార శాఖాధికారి శ్రీ మ్యూర్ట్రిస్ "విధానము అమెరికా విదేశాంగ శాఖ రద్దుచేసినట్లు, ఆయన తనపాత్రులకు మించి వ్యవహరించడమే చర్యకు కారణమని తెలుస్తున్నది.

కొంగోనుంచి కటాంగా వేరుపడుటను అమెరికా, బెల్జియంలు ఆమోదించలేదు. శ్రీ మ్యూర్ట్రిస్ విచ్ఛిన్నవాదులకు బహిరంగంగా మద్దతు చేసినట్లు ఒక ఆరోపణ ప్రచారంలో కలదు.

కిరాయి సైనికులవల్ల కల్లోలం

సమితి పునరారోపణ

ఐక్యరాజ్యసమితి, న్యూయార్క్: జనవరి 11: కటాంగాలో విదేశీ కిరాయి సైనికులు యింకా విచ్చలవిడిగా సంచరిస్తున్నారని, వారిచేతులలో కటాంగాలో సైనిక పరిస్థితి అస్థిరంగా వుంటున్నదని కొంగోలో సమితి పౌర వ్యవహార నిర్వహణాధికారి డాక్టర్ స్టువర్ట్ లిన్నర్ నిన్న విక్కడ విడుదలైన ఒక నివేదికలో పేర్కొన్నారు.

విదేశీయులలో కిరాయి సైనికుల రిక్రూట్‌మెంట్ ఆగిపోలేదని, కటాంగాకు కొత్త బ్రాంతులను యింకా పుష్కలంగా తరలిస్తున్నదని ఆయన తెలియజేశారు.

గుజరాత్ గవర్నర్ పర్యటన

హైదరాబాద్, జనవరి 10. గుజరాత్ గవర్నర్ జనవరి 12 వ తేదీన ఉ. 8 గంటలకు రైలులో హైదరాబాదుకు చేరుకుంటారు. జనవరి 16 వ తేదీన ఉ. 9-15 గంటలకు రైలులో బొంబాయి మీదుగా ఢిల్లీ వెళ్తారు.

నేహ్రూకు మైసూర్ కాంగ్రెస్ ఆహ్వానం

(స్వకీయ విలేఖరి)

బెంగుళూరు, జనవరి 9: మైసూర్ ప్రదేశ్ కాంగ్రెస్, ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూను బెంగుళూరుకు తన్ని వెళ్లవలసిందిగా ఆహ్వానించింది. శ్రీ నెహ్రూ ఈ ఆహ్వానాన్ని అంగీకరించవచ్చునని తెలుస్తున్నది.

శ్రీ నెహ్రూ బెంగుళూరికి వచ్చేసందర్భంలో కాంగ్రెస్ బలాన్ని అధికం చేసుకోవడానికి వీలుగా పెద్దపుత్సవాన్ని ఏర్పాటు చేయగలరని, ఆ పుత్సవానికి రావలసిందిగా శ్రీ నెహ్రూను ఆహ్వానించారు.

మైసూరులో కాంగ్రెసుకు బలం లేకపోవడమంటూ లేదు. వచ్చే ఎన్నికలలో కాంగ్రెసుకు ఎట్లా లేదన్నా 150 స్థానాలు లభిస్తాయి. ప్రతిపక్షాల బలాన్ని చెప్పుకోదగ్గ రీతులో కూడా ఏమీ వుండకపోవచ్చు.

కాంగ్రెసు ఎన్నికల ప్రచారంలోనూ అన్నికూటములు పూర్తి అయినా ప్రజలే కాంగ్రెసు తప్పకుండా శ్రీ నిజలింగప్ప రాష్ట్ర మంత్రిగా ప్రచారం చేయటానికి ఒక నెలవాటు పర్యటన పెట్టుకున్నారు.

కొత్తరకం టెలిఫోన్ 'ప్రియదర్శిని' ఉత్పత్తి

బెంగుళూర్‌లో ప్రారంభం; సుబ్బరాయన్‌కు ఖరూకరణ

బెంగుళూరు, జనవరి 9 పానిక 'ఇండియన్ టెలిఫోన్స్ ఇండస్ట్రీస్' లో తయారుచేసిన కొత్తరకం టెలిఫోన్‌ను నిన్న తంతితపాలాశాఖమంత్రి శ్రీ సుబ్బరాయన్‌కు బహూకరించారు.

ఈ కొత్తరకం టెలిఫోనుకు 'ప్రియదర్శిని' అని పేరుపెట్టారు దీని ధర యంత్రం అల్యూమినియం మిశ్రమంతో తయారు చేసినందు కు కొంత ఎక్కువగా వస్తుందని అయినా టెలిఫోన్ లోగా అందరినీ పూర్తిగా సంప్రతించటం జరుగుతుందని పునరుద్ఘాటించారు.

రాష్ట్రంలో డెన్మార్క్ ప్రధాని పర్యటన

హైదరాబాద్, జనవరి 10:

డెన్మార్క్ ప్రధాని శ్రీ విగో కంప్మన్ దంపతులు, విజయాంగమంత్రి శ్రీ కె. ఎ. కోశ దంపతులు జనవరి 27 వ తేదీన సా. 5.30 గంటలకు బుడాపెస్టు నుంచి విమానంలో విశాఖపట్నం చేరుకుంటారు వారు శ్రీకాకుళంలో పాలకొండ తాలూకా రాజాం సమీపంలో పోగిరిపద్దమున్న కుష్ఠువ్యాధి చికిత్సాకేంద్రాన్ని సందర్శించి జనవరి 28 వ తేదీన సా. 4 గంటలకు కలకత్తాకు వెళ్లిపోతారు.

ఐరోపా ఏకీకరణ: త్వరలోనే కామన్వెల్తు ప్రధానుల సభ

మాక్మిలన్ సన్నిహితవర్గాల వెల్లడి: ఇంకా నిర్ణయం కాలేదని బ్రిటిష్‌మంత్రి వ్యాఖ్య

లండన్, జనవరి 9. బ్రిటిష్ కామన్వెల్తు వ్యవహారాలమంత్రి డంకన్ సాండిస్ కామన్వెల్తు ప్రధాన సమావేశం జరుగుతుందని బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్‌తో ఇక్కడకు తిరిగివచ్చిన వారిలో ఒకరు చెప్పారు. శ్రీ మాక్మిలన్ పెడిక్కడ పశ్చిమ జర్మనీ ఛాన్సెలరు శ్రీ కొన్రాడ్ అడెనౌర్‌తో చర్చలు జరిపారు.

కామన్వెల్తు ప్రయోజనాలను గాని ఐరోపా స్వేచ్ఛా వాణిజ్య సంఘం ప్రయోజనాలను గాని బ్రిటన్ విడనాడదలచలేదని శ్రీ మాక్మిలన్ బ్రసెల్సులో ఆరు రాజ్యాలతో జరిపిన చర్చలలో సూచించినట్లు తెలియవచ్చింది.

కామన్వెల్తు ప్రధానుల సమావేశం జరపడం గురించి గట్టిగా ఏమీ నిర్ణయం కాలేదని బ్రిటిష్ ఆర్థిక మంత్రి శ్రీ ఎడ్వర్డ్ హీత్ నిన్న తెలిపారు విలేఖరులతో మాట్లాడుతూ పూర్తి సంప్రతింపులు జరుగుతున్నాయని, ఇంకా విభిన్న అభిప్రాయాలతో కొనసాగుతాయని, ఏమయినా బ్రిటన్ మార్కెట్లో చేరే లోగా అందరినీ పూర్తిగా సంప్రతించటం జరుగుతుందని పునరుద్ఘాటించారు.

లంచం పడుతుండగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అరెస్టు

(స్వకీయ విలేఖరి) విశాఖపట్నం, జనవరి 9

ఒక కంట్రాక్టరుమండి రు 500 లంచము తీసుకుంటుండగా విశాఖపట్నం పి డబ్లు. డి (గృహనిర్మాణవిభాగం) ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ అమీన్‌ను అవినీతి నిరోధకశాఖ డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ పుల్లయ్య అరెస్టుచేశారు. విశాఖపట్నం. కాకినాడ పోలీసు ఇన్‌స్పెక్టరు సహాయంతో డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు వలపన్నిన లంచము తీసుకుంటున్న శ్రీ అమీన్‌ను పట్టుకున్నారు. ఇంజనీరు తరువాత జామీనుపై విడుదలయ్యాడు.

సగరాని కామన్వెల్త్ విద్యామంత్రుల రాక

హైదరాబాద్, జనవరి 9:— కామన్వెల్త్ విద్యామంత్రులు జనవరి 20 వ తేదీన సా. 5-30 గంటలకు బెంగుళూరునుంచి విమానంలో హైదరాబాద్‌కు వస్తారు. మళ్ళా సా. 5-45 గంటలకు విమానంలో రైలుద్వారా ఢిల్లీ వెళ్తారు.

హైదరాబాద్, జనవరి 9: గవర్నర్ శ్రీ ధీమన్ పర్వార్ మరి ఇనాళ్ళ ఉదయం శ్రీ గోపాలరావు ఎక్బోటే, భువనేశ్వరి, అసిస్టెంట్ డైరెక్టరు డాక్టర్ ఇ. యస్. ఖోషూ లతోను కలుసుకున్నారు. శ్రీ ఎ. సి. విజయ పర్వార్ రాజధానికి బయలుదేరి వెళ్లారు.

యగరాని కామన్వెల్త్ విద్యామంత్రుల రాక

హైదరాబాద్, జనవరి 9:— కామన్వెల్త్ విద్యామంత్రులు జనవరి 20 వ తేదీన సా. 5-30 గంటలకు బెంగుళూరునుంచి విమానంలో హైదరాబాద్‌కు వస్తారు. మళ్ళా సా. 5-45 గంటలకు విమానంలో రైలుద్వారా ఢిల్లీ వెళ్తారు.

యం. ఆర్. వెళ్ళిన వ్యాయవాది

శ్రీ యమ్. ఆర్. వెళ్ళిన వ్యాయవాది వివరించారు.

రాష్ట్రపతి పర్యటన

హైదరాబాద్, జనవరి 10: రాష్ట్రపతి శ్రీ రాజేంద్రప్రసాద్ ఈనెల 20 వ తేదీన సా. 5-30 గంటలకు బెంగుళూరునుంచి విమానంలో హైదరాబాద్‌కు వస్తారు. మళ్ళా సా. 5-45 గంటలకు విమానంలో రైలుద్వారా ఢిల్లీ వెళ్తారు.

ఉదుగు

తూర్పు నేపాల్ కల్లోలిత ప్రాంతాల్లో సైన్యం కాపలా

24 గంటల కర్ఫ్యూ అమలు

డార్జిలింగ్, జనవరి 9:

ఇటీవల కైతుల తిరుగుబాట్లు జరిగినట్లు తెలుస్తున్న తూర్పు నేపాల్‌లోని ఇలామ్ తదితర ప్రాంతాలలో 24 గంటల కర్ఫ్యూ విధించారనీ, ఈ ప్రాంతాలలో నేపాల్ సేనలు గస్తీ తిరుగుతున్నాయనీ పరిస్థితి ప్రశాంతంగా ఉందనీ తెలుస్తున్నది.

ఇదిలా ఉండగా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నేపాల్ డార్జిలింగ్ పరిహద్దులపై భద్రతా దళాలను పటిష్టంచేసి సరిహద్దు ప్రాంతాలలోని పశ్చిమ సు న్న భారతీయుల రక్షణకు తగు చర్యలను తీసుకుంది.

నేపాల్ ప్రభుత్వపు ప్రతి పక్షాలు భారతదేశంలో స్థావరం ఏర్పరచుకొని సరిహద్దులా దాటిరచ్చి దెబ్బతీసి తిరిగి పోయే పద్ధతి అవలంబిస్తున్నా యని నేపాల్ విదేశాంగ మంత్రి డాక్టరు తులసిగిరి నేడు కాట్మండూలో అన్నారు ఈ ఆరోపణలను భారత ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ఖండించారు

నేపాల్‌లోని వీధత్వి వర్గాలలో భారతీయులు బాలాంటున్నా రన్న ఆరోపణలను కాట్మండూలోని భారతి రాయబార కార్యాలయం ఖండించింది

పోలీసు కాలాలపై ప్రజలదాడి

కలకత్తా, జనవరి 8 నేపాల్ రాజు నిరంకుశత్వం, దమనకాండ ఫలితంగా నేపాల్‌లో పెక్కుచోట్ల పాయుం తిరుగుబాట్లు ప్రారంభమైనవని నేపాలీ కాంగ్రెసు అధ్యక్షుడు జనరల్ సువర్ణ సంషేర్ నేడు విలేఖరుల గోష్ఠిలో తెలిపారు. గతకొంత మధ్యలో ప్రారంభమైన ఈ ఉద్యమం త్వరలో దేశవ్యాప్తం కాగలదని చెప్పారు

"ప్రజలు అనేక పోలీసు కాలాలు పట్టుకున్నారు. ఆయుధాలు, మందుగుండు స్వాధీనం చేసుకున్నారు అన్ని జిల్లాలలోను ప్రతిఘటన పొగుతున్నది. ఆయుధాలు వశమైనాయి గనుక ప్రభుత్వసేనలు ఆయా కాలాలను తిరిగి స్వాధీనం చేసుకున్నా, ఫరవాలేదు."

"నేపాల్ రాజు అనవసరంగా తన ప్రచారంలో భారత్ నేడు ఉదహరించి, సంబంధాలు చెడగొట్టడం విచారకరం న్నేహంగా వుండే పొరుగు రాజ్యంపై నింద్రారోపణలు తగవు. పైగా అంతర్జాతీయ మర్యాదకు భంగకరం. మా దేశ విరోధుల పేరు తూ ఇదా చెడిపోతుంది రాజుకు మనోనిగ్రహం లేదని, చిత్తచాంచల్యం ప్రదర్శించిందని పిల్లడవుతుంది దేశాన్ని సరియైన త్రోవన పడపాలంటే పార్టీ మెంటును, ప్రజాస్వామిక హక్కులను, పునరుద్ధరించడం ఒక్క చేయాల్సిందే, నేపాలీ కాంగ్రెసు స్వేచ్ఛకోసం, ప్రజాస్వామ్యం కోసం, పోరాడుతున్నది విజయం లభించేవరకు ఇది కొనసాగుతుంది

"నేపాల్ రాజు శ్రీ మహేంద్ర తనకు వ్యతిరేకంగా పాటే ఈ కార్యకలాపాలను దేశద్రోహులు పాల్గొంటేదిగా వర్గిస్తున్నారు రాజకీయ వ్యతిరేకతను రాణాలతో పోల్చారు. ఈ రాణా లే నేపాల్ పురోభివృద్ధిని 100 ఏండ్లుగా అడ్డుకున్నారు ప్రజాఉద్యమాలను ఇలా ఇలా వర్ణించడం రాజు దూరదృష్టి, వివేకం, లేవని బుజువు చేస్తున్నది"

"1950 లో జరిగిన విప్లవాన్ని రాజు గుర్తుకు తెస్తున్నారు. ఆ నాడు రాజు నేపాల్‌ను వదలి పారిపోయారు భారత్‌లో శరణు వేడుకున్నారు ఆ నాడు నేపాల్ కాంగ్రెసు, రాణా పాలీని కూల్చివేసి, రాజును తిరిగి రప్పించి ప్రజాస్వామ్యానికి బాటలు వేసింది. ఈ నాడు రాచరికపు నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడుతున్నది."

"నేపాల్‌లో ప్రతి గ్రామంలోను కాంగ్రెసు కాళ్ళు లున్నవి ప్రజలే పోరాడుతున్నారు. బయటనుంచి ఎవరూ ఆదేశించడంలేదు. రాజుపట్ల ప్రజలు విసిగివున్నారు కనుక ఈ నాడు ఏమయినా జరుగవచ్చు 'రాజకీయ సమావేశాలు, పూరేగింపులు, జరుపుకునే స్వేచ్ఛకూడా నేపాల్‌లో లేదు భారతీయ పత్రికలనుకూడా శ్రద్ధగా పఠించాక నే, అమ్ముకోంపం నిషేధించేస్తున్నారు."

"ఘట్టుండులో భారత్ వ్యతిరేక ప్రచారం చాలకాలంగా వున్నది కనుక ఈ ఉద్యమంవల్ల సంబంధాలే మీ చెడవు. అయితే స్నేహానికి ప్రాతిపదికగా కొన్ని సుంచి, స్థిరమయిన, సూత్రాలు వుండాలి."

"నేపాల్ కమ్యూనిస్టులు రాజును బలపరచడం విచారకరం వారిలో అగ్రగణ్యులు రాజుకు స్నేహితులవుతున్నారు"

నేపాల్ రాజు ఆరోపణలు

డార్జిలింగ్, జనవరి 10 నేపాల్‌లోని ప్రస్తుత ఉద్యమానికి ఇతర ప్రాంతాలవారి మద్దతు ఉందని నేపాల్ ప్రభుత్వంచేసిన ఆరోపణను గూర్కా పరిషత్ నాయకుడు శ్రీ భీరత్ సమ్‌షేర్ నేడు ఖండించారు

నేపాల్‌లో పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించటానికి తమ పక్షాన్ని నేపాలీ కాంగ్రెస్‌లో విలీనం చేయదలచినట్లు శ్రీ సమ్‌షేర్ ఇటీవలనే ఒక ప్రకటనచేశారు దద్దయిన శాసనసభలో గూర్కా పరిషత్ ప్రతిపక్షంగా ఉండేది.

గతరాత్రి శ్రీ సంషేర్ ఒక ప్రకటన చేస్తూ 'నేపాల్‌కు బయటినుండి ఏ ముప్పూ లేదని స్పష్టంచేయదలచాను. నేపాల్ ఉద్యమం నేపాల్‌లోనే ఉద్యమం నేపాల్‌లోనే పుట్టి అక్కడే పెరిగింది అన్నారు

నేపాలీ కాంగ్రెస్ రాణాలరాజ్యాన్ని తిరిగి స్థాపింప చూస్తున్నదనే ఆరోపణను ఆయన ఖండించారు

ఉద్యమాన్ని ప్రారంభించేందుకు భారత్ నుండి నేపాల్‌లోకి వెళ్లలేదనీ, అజాతశత్రువంటి ఉన్న నేపాలీ స్వాతంత్ర్యత్వీరులే పోరు ప్రారంభించారనీ ఆయన అభిప్రాయపడ్డారు.

భారత ప్రభుత్వవర్గాల ఖండన

న్యూఢిల్లీ, జనవరి 10 నేపాల్‌లోని పోలీసుస్టేషన్లపై జరిగిన దాడులు భారతప్రాంతంనుండి నిర్వహింపబడుతున్నాయని నేపాల్ విదేశాంగమంత్రి చేసిన ఆరోపణను ఇక్కడి అధికార వర్గాలు అధారరహితమని ఖండించాయి

నేపాల్ ప్రభుత్వ వ్యతిరేక దళాలు భారత్ నుండి జరుగకుండా నిరోధించటమే భారతవిధానమై ఉండగా దాడులనిగిరి ఆరోపణలు చాల ఆశ్చర్యకరంగా ఉన్నాయని ఈ వర్గాలు అభిప్రాయపడ్డాయి

ఈ దాడులన్నీ నేపాలీ కాంగ్రెసుకు పట్టుకొమ్మ అయిన తూర్పు ప్రాంతాన జరుగుతున్న విషయం ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నారు

నేపాల్‌లో శాంతిభద్రతల నిర్వహణ బాధ్యత నేపాల్ ప్రభుత్వానిదే నని అక్కడి దాడులవిషయం భారత్‌కు సంబంధంలేదనీ భారత ప్రభుత్వ వర్గాలు చెప్పాయి.

శ్రీకృష్ణపురిలో రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్‌తో తీవ్రంగా చర్చలు సాగిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య.

విజయవాడ పడవల రేవు పోర్టుకు వర్తకుల సుముఖత

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

విజయవాడ, జనవరి 9. ఈ పట్టణంలో ప్రస్తుతం హైదరాబాద్ రోడ్డు ప్రక్క ఉన్న వార్ఫును మరోచోటికి తరలించేందుకు తమ కేమీ అభ్యంతరం లేదని పట్టణవర్తకులు నిన్న హైదరాబాదులో పురపాలక శాఖామంత్రి శ్రీ నందుముల నరసింగరావుకు తెలిపారు

ఈ ప్రాంతంలో వర్తకం హెచ్చుకావడంవల్ల లారీలు అధికంగా తిరుగుతున్నాయి. ప్రస్తుత హైదరాబాదు రోడ్డు వెడల్పు అంతగా లేదంటే రోడ్డుపై రాకపోకలు జరగడం ఎంతో కష్టంగా ఉంది ఈ సమస్యకు తగిన చేందుకు వీలుగా యీరోడ్డును వెడల్పు చేయడానికి కల అవకాశాలను మంత్రి స్వయంగా పరిశీలించారు ఈ రోడ్డును వెడల్పు చేసేందుకు వార్ఫును మరోచోటికి తొలగించడం తప్ప గత్యంతరం లేదని మంత్రి అభిప్రాయపడ్డారు ఈ వార్ఫును తొలగించవలసి అడ్డు చెప్పుతారా అని మంత్రి వర్తకులను ప్రశ్నించగా తమకేమీ అభ్యంతరం లేదని జవాబు చెప్పారు అయితే రోడ్డుకు ప్రక్కగా ఎంతో కాలంగా ఉంటున్న రధాన్ని తొలగించరాదని వారు కోరారు.

ఇంగుకు మంత్రి అభ్యంతర మేమీ చెప్పలేదు

మంత్రి శ్రీ నరసింగరావు నిన్న సాయంకాలం పట్టణంలోని కొన్ని ప్రాంతాలను చూచారు. ఈయన వెంట శ్రీయుతులు అయ్యదేవర కాళేశ్వరరావు, జి ఎస్ రాజు, పురపాలక ఇంజనీరు శ్రీ వెంకటేశ్వరరావు, డిప్యూటీ కమిషనరు శ్రీ మున్వాడీ, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీ జగన్నాథరావు, హెల్త్ ఆఫీసరు శ్రీ పల్లారు

ముందుగా కృష్ణలంక ప్రజల్ని, అక్కడ కట్టిన యిళ్లను చూశారు. ఇక్కడ సుమారు 40 వేల మంది ప్రజలు నివసిస్తున్నారనీ, నిషిద్ధప్రాంతాల జాబితానుండి దీనిని తొలగించవలసినదని అక్కడి ప్రజలు మంత్రినీ కోరారు ఈ విషయాన్ని శ్రద్ధతో పరిశీలించవలసినదని శ్రీ నరసింగరావు తోమీరాఇచ్చారు కృష్ణానదికి ఒడ్డువరకు వెళ్లి, అక్కడ నిర్మించబడుతున్న ఇంటినిచూసి, మంత్రి ఆశ్చర్యం చెందారు. నదికి యింత సమీపంగా కట్టడం ఆయనకు విస్మయం కలిగించింది కృష్ణలంకలో కరకట్ట ఎక్కడ నిర్మించబడేదీ ఇంజనీర్లు తేల్చవలసి ఉన్నదనీ, కట్టలోపలి యిళ్లను పడగొట్టవలసి ఉంటుందనీ పౌరులకు మంత్రి స్పష్టంగా చెప్పారు ఇన్నిపక్కాయిళ్లను పురపాలక సంఘం అనుమతిపొందకుండా ఎలా నిర్మించారనీ, యీ విషయంలో పురపాలక సంఘం ఏమిచేస్తోందనీ మంత్రి ప్రశ్నించారు తాము ప్రాసిక్యూట్ చేస్తున్నట్లు పురపాలక అధికారులు వివరించారు. పురపాలక సంఘంవారు ప్రాసిక్యూట్ చేస్తున్నారనీ, కోర్టులలో ఏదో స్వల్పంగా విధిస్తున్న జరిమానాలను చెల్లించామనీ కొంతమంది పౌరులు తెలిపారు. నిషిద్ధ ప్రాంతంలో అనుమతిలేకుండా కట్టినందున కరకట్ట నిర్మాణం సమయంలో పడగొట్టే ఇళ్లకు ఎలాంటి నుదరాయివ్వబడదని మంత్రి స్పష్టంచేశారు. ఇందుకు అక్కడిపౌరులు అంగీకారం తెలిపారు

తిరువాళ్ళ మంత్రి భాస్కరరావు పేట వెళ్ళగా అక్కడివారు తమను ఆ ప్రాంతంనుంచి ఖాళీచేయించవలదని విన్నవించారు. ఇది మరికొద్దికాలమే యిక్కడి నివాసస్థులకు సుఖాన్నివ్వాలనీ కోరినీలో ఇళ్లస్థలాలను యిచ్చి, యీప్రాంతం 80 ఎకరాలలోను సుందరమైన ఉద్యానవనం ఏర్పాటుచేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రాంతంవారిని ఖాళీచేయించకుండా రి వెన్యూ శాఖ శాశ్వతాలకు ఉత్తర్వు ఇచ్చింది ఈవిషయాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తామని మంత్రి చెప్పారు.

విద్యాభివృద్ధికి కామన్వెల్తు కృషి

భారతసహాయం ప్రశంస

న్యూఢిల్లీ, జనవరి 8: విద్యాభివృద్ధి విషయంలో కామన్వెల్తు దేశాల పరస్పరార్థపూర్వకమైన కృషికి భారతదేశం చేసిన సహాయం, కామన్వెల్తులోని అభివృద్ధిచెందిన యితర దేశాలు చేస్తున్న సహాయంతో దీటుగాలేకపోయినప్పటికీ, అంత తక్కువ ఏమీకాదని, కామన్వెల్తు దేశాల విద్యా విషయక సహకారం యీవారం యిక్కడ ప్రారంభించిన సందర్భంలో పేర్కొంటున్నారు

విద్యావిషయాల్లో కామన్వెల్తు దేశాలనుంచి కేవలం ప్రయోజనం పొందటంతో ఊరుకోకుండా సమిష్టికృషికి భారతదేశం, చెప్పుకోదగ్గ సహాయం చేస్తున్నదని సూచించడం జరిగింది.

కామన్వెల్తు స్కాలర్ షిప్పులు, ఫెలోషిప్పుల పథకానికి భారత తృతీయ ప్రణాళికలో రూ25 28 వేలు కేటాయించబడ్డది 1962-63 సంవత్సరానికి భారతదేశం రు 345 వేలు కేటాయించింది

ఇంకే కాకుండా 'జనరల్ స్కాలర్‌షిప్స్' పథకం క్రింద 1954 నుంచి కామన్వెల్తు దేశాలనుంచి వచ్చే' విద్యార్థులకు ఏటా 8 లక్షలు భారతదేశం ఖర్చు పెడుతున్నది

కటాంగాకు నేటికీ ఫ్రెంచి కిరాయి సైనికుల రాక

బ్రిటన్‌కు, సమితికి తిరిగి వివాదం

లియోపాల్డ్‌విల్లే, జనవరి 9.

ఫ్రెంచిభాష మాట్లాడే 35 మందికిరాయిసైనికులు కటాంగాలో పోంబే తరఫున పోరాడేనిమిత్తం పారిస్‌నుంచి విమానంలో పూర్వపు ఫ్రెంచికాంగోలోని బ్రాజావిల్లికివచ్చి వెంటనే ప్రత్యేక విమానంలో ఉత్తర రొడీషియాలోని ఎండోలాకు బయలుదేరివెళ్ళినట్లు ఐక్యరాజ్యసమితి ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

ఉత్తర రొడీషియా విదేశాంగవిధానానికి బాధ్యతవహిస్తున్న బ్రిటన్‌కు, సమితికి ఇందుమూలంగా తిరిగి తీవ్ర వివాదమేర్పడగలదని భావిస్తున్నారు.

ఈ మధ్యనే, కటాంగా అధ్యక్షుడు శ్రీ మోంబే తిరుగుబాటుగా ఏ శ్వేతజాతీయుడూ పోటీ చెయ్యడం లేదని బుకాయించాడు,

కిరాయి సైనికులనుంచే సమితికి, పోంబేకు తీవ్ర వివాదం జరుగుతున్న విషయం పాఠకులకు విదితమే

పారిస్‌నుంచి కిరాయి సైనికులతో పాటే ప్రయాణం చేసిన సమితిపౌరసిబ్బంది రాయిటర్ విలేఖరితో ముచ్చటిస్తూ కటాంగాలో పోరాడేందుకు తిరుగుబాటుచేసి వారిని దాపరికం లేకుండా చెప్పివేసినట్లు వెల్లడించాడు

సమితి సైనిక సిబ్బందిని లియోపాల్డ్‌విల్లే నుంచి సదిదాటి, బ్రాజావిల్లే చేరి కిరాయి సైనికులతో వారి ఉద్దేశం నిజమేనని గ్రహించారు,

కిరాయి సైనికులందరూ ఫ్రెంచి భాష మాట్లాడేవారందరూ ఫ్రెంచి పౌరులై వుండకపోవచ్చునని కూడా సమితి ప్రతినిధి అన్నారు

ఒకవారం క్రితం మూడు రాయల్స్ నుంచి వెలువడిన ఒక పత్రికలో కటాంగాలో పోరాడేవారూ, పదోయపడదలచినవారూ ముందుకు రావాలని ఒక అడ్వర్టయిజ్‌మెంటు పడింది.

సెనోబీ, జనవరి 9: మొజాంబిక్ నుంచి భారతీయులు ఇక్కడకు గానీ కెన్యాకుగానీ కిరణార్థులుగా వస్తున్నారన్న పంగతి తమకు తెలియదని భారతీ ప్రతినిధివర్గం వారొకరు చెప్పారు కెన్యా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కూడా తమకీ విషయం తెలియదన్నారు. రేవులు, విమానాశ్రయాలు అన్నీ కలవ అధికారుల ఆధీనంలో వే కలవని ఎవరు దేశంలో ప్రవేశించినా, వారికి ముందుగా తెలియజేయాలనీ వున్నదనీ అన్నారు.

జనవరి 14 జీతంమీద సెలవు

ఆంధ్రప్రభుత్వం ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 10 హైదరాబాద్ దుకాణాలు, ఆఫీసులు (షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్స్) పట్టణాలలో పనిచేసే ప్రాంతాల్లోపనిచేస్తున్న ఉద్యోగులందరికీ సంక్రాంతి పర్వదినాన 14 వ తేదీన జీతం చెల్లించే సెలవు దినంగా ప్రభుత్వం ప్రకటించింది. కొబట్టి దుకాణాలు, ఆఫీసుల యజమానులందరు, తమ పనివారికి జీతంమీద సెలవు యివ్వవలసి నదిగా ప్రభుత్వం అభ్యర్థించింది అట్లా యివ్వనివారి మీద చర్య తీసుకోబడుతుంది

మరాఠీ సాహిత్య సమావేశం

హైదరాబాద్, జనవరి 10: కర్నూలు శ్రీ భీమసేన్ పవారీ జనవరి 14 వ తేదీ నాకు 5 గంటలకు పరోలీలోని హాల్లో మరాఠీ సాహిత్య సమావేశము ప్రారంభిస్తారు మొదటి రోజున ప్రఖ్యాతి నుంచారి రచయిత శ్రీ శాలాకాస్త్రి హార్గల్ ఉపన్యసిస్తారు. సభకు కర్నూలు నవాబ్ మెహదీ నవాజ్ జంగ్ జనవరి 15 వ తేదీ యస్మైత్-భారతీ సూర్యోదయ గోష్ఠిలో పాల్గొంటారు.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd, by S Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1 Editor Sambhu Prasad Phone Madras 22244 & 21747 Hyderabad 5703